ప్రకాశం జిల్లా తేది:11.01.2024

**రాబోవు ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీసులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారు**

**ఎన్నికల ప్రక్రియ సహజవుగా జరిపేందుకు నిర్వర్తించాల్సిన ప్రామాణికాబద్ధ విధి విధానాలు, అమలు చేయాల్సిన నిబంధనల నియమావళి, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై పోలీసులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ గారు**

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గురువారం ఒంగోలులోని డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ లో ఎన్నికల విధివిధానాలు, ఎన్నికల నిబంధనల నియమావళి, ప్రామాణికాబద్ధంగా పనిచేయు విధానాలు, కీలకమైన భద్రత, బందోబస్త్ చర్యలు తదితర అంశాలపై 3వ బ్యాచ్ పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు.

ఎన్నికల ప్రక్రియ సహజవుగా జరిపేందుకు నిర్వర్తించాల్సిన విధి విధానాలు, అమలు చేయాల్సిన నియమ నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, ఎలక్షన్ సంబంధిత చట్టాలు మరియు నేరాలు, ఎన్నికల్లో నగదు, మద్యం అక్రమ రవాణా, అక్రమ ఆయుధాలు, ఇతర ప్రభావిత వస్తువులకు అడ్డకట్ట వేసే చర్యలు, సున్నితమైన, సమస్యాత్మక/అతి సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, పోలీస్ శాఖ తీసుకోవాల్సిన భద్రత చర్యలు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.

రాబోవు ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిపించేలా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడిన దగ్గరనుండి ఎన్నికలు పూర్తిస్థాయిలో ముగిసే వరకు ఎన్నికల కమిషన్ నియమ నిబంధన మేరకు తమకు కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించుటకు కృషి చెయ్యాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో *DSB DSP* బి.మరియాదాసు, ట్రాఫిక్ డిఎస్పీ వి. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ రామరాజు, మార్కాపురం డిఎస్పీ వీర రాఘవరెడ్డి, దిశ డిఎస్పీ *Ch.* శ్రీనివాసరావు, సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




